## కేసీఆర్ హయాంలోనే మహిళా సంక్షేమం



### మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన ఎంపీ వద్దిరాజు

ఖమ్మం, మార్చి 7: తెలంగాణ తొలి సీఎం కేసీఆర్ హయాంలోనే మహిళలకు సంక్షేమం, అభివృద్ధి సాధ్యమైందని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర మహిళలందరికీ శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహిళల భద్రత, సంక్షేమం, సాధికారత, చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కల్పనకు మాజీ సీఎం కేసీఆర్ చిత్తశుద్ధితో కృషిచేశారని గుర్తుచేశారు. వారి కోసం అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేశారని వివరించారు. విదేశాల్లో విద్యనభ్యసించేందుకు రూ.20 లక్షలు, కల్యాణలక్ష్మి, షాదీముబారక్ పథకాలను ప్రవేశపెట్టి 1,00,116 రూపాయలను అందించారని తెలిపారు.

## అన్ని రంగాల్లోనూ మహిళల ప్రతిభ

### సమాజ నిర్మాణంలో వారిది కీలకపాత్ర: మాజీ ఎంపీ నామా

ఖమ్మం, మార్చి 7: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీఆర్ఎస్ నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామా నాగేశ్వరరావు మహిళలకు శుక్రవారం ఒక ప్రకటనలో శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తున్నారని, కుటుంబం నుంచి సమాజం వరకు ప్రతి రంగంలో వారు తమ ప్రతిభను చాటుకుంటూ ఉన్నత స్థానాలను అధిరోహిస్తున్నారని పేర్కొన్నారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో మహిళల కోసం కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, ఒంటరి మహిళలకు ఆసరా పింఛన్లు వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారని గుర్తుచేశారు. స్థానిక సంస్థల్లో మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.





**బీసీ రిజర్వేషన్ల ఖరారు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల కులగణన సర్వే చేపట్టిన విషయం విదితమే. అయితే సర్వేలో పాల్గొన్న ఎన్యూమరేటర్లు, కంప్యూటర్ డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇవ్వాల్సిన పారితోషికం ఇవ్వకుండా కాంగ్రెస్ సర్కార్ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నది. దీంతో వారు ఐదునెలలుగా తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లావ్యాప్తంగా కులగణన సర్వేలో మొత్తం 4,608 మంది సిబ్బంది పాల్గొన్నారు. 481 గ్రామ పంచాయతీలు, 100 మున్సిపల్ వార్డుల్లో జరిగిన సర్వేలో 2,460 మంది ఎన్యూమరేటర్లు పాల్గొనగా ఆ వివరాలను సుమారు 1,800 మంది ఆపరేటర్లు కంప్యూటర్‌లో డాటా ఎంట్రీ చేశారు.** – అశ్వారావుపేట, మార్చి 7

- కులగణన సిబ్బందికి అందని 'ప్రోత్సాహకం'
- 5 నెలలుగా ఎన్యూమరేటర్ల ఎదురుచూపులు
- డాటాను ఎంట్రీ చేసే ఆపరేటర్లకూ తప్పని తిప్పలు
- నిధులు విడుదల చేయని కాంగ్రెస్ సర్కారు
- ఆర్థికంగా సతమతమవుతున్న సిబ్బంది



కులగణన వివరాలను నమోదు చేసుకుంటున్న ఎన్యూమరేటర్లు (ఫైల్)

# సర్వే పారితోషికమేది?

కులగణన సర్వే చేస్తున్న ఎన్యూమరేటర్ (ఫైల్)

రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లు పెంచాలనే ఉద్దేశ్యంతో కాంగ్రెస్ సర్కార్ కులగణన సర్వే చేపట్టింది. గత ఏడాది నవంబర్ 9 నుంచి 24వ తేదీ వరకు సర్వే నిర్వహించింది. ఇందుకు గాను మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు, సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, బిల్లు కలెక్టర్లు, మెప్మా రిసోర్స్‌పర్సన్లు, గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు, ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఫీల్డ్ అసిస్టెంట్లు, కాంట్రాక్ట్ అధ్యాపకులు, ఎంఆర్‌సీ సిబ్బందిని ఎన్యూమరేటర్లుగా నియమించింది. వీరంతా నిర్ణీత తేదీల్లో ఇంటింటికీ వెళ్లి సర్వే నిర్వహించారు. ప్రతి గ్రామంలోని కుటుంబాల వివరాలను సేకరించి ప్రత్యేకంగా అందించిన ఫాంలో నమోదు చేశారు. సర్వేను క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు మండల స్థాయి అధికారులను సూపర్‌వైజర్లుగా నియమించింది. ఎన్యూమరేటర్లు చేసిన సర్వేను పర్యవేక్షిస్తూ కుటుంబాల వివరాలను నమోదు చేసిన ఫారంలను తనిఖీ చేసి రోజూ వారీగా జరిగిన సర్వే వివరాలను సూపర్‌వైజర్లు ఉన్నతాధికారులకు నివేదించారు. అలాగే సర్వే వివరాలను వెబ్‌సైట్‌లో నమోదు చేసేందుకు డాటా ఎంట్రీ ఆపరేటర్లను కూడా నియమించింది.

### పారితోషికం ఇలా..

కులగణన సర్వేలో పాల్గొనే సిబ్బందికి ప్రభుత్వం పారితోషికం ప్రకటించింది. సర్వే నిర్వహించిన ఎన్యూమరేటర్లకు రూ.10 వేలు, సూపర్‌వైజర్లకు రూ.12 వేలు, వెబ్‌సైట్‌లో కుటుంబ వివరాలు నమోదు చేసిన డాటా ఎంట్రీ ఆపరేటర్లకు ఒక్కో ఫాం నమోదు చేసినందుకు సుమారు రూ.25 చెల్లించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అయితే గత ప్రజాపాలన దరఖాస్తులను ఆన్‌లైన్ చేసినందుకు మీ సేవా కేంద్రాలకు రూ.15, ప్రభుత్వ కార్యాలయాల్లో పనిచేసే ఆపరేటర్లకు రూ.5 చొప్పున చెల్లించింది. సర్వేకు ముందే ప్రభుత్వం ఫాంల ముద్రణ, ఇతర అవసరాలకు కొంత నగదు మంజూరు చేసింది. సర్వే పూర్తై సుమారు ఐదునెలలు గడుస్తున్నా నేటికీ ప్రభుత్వం పారితోషికం చెల్లింపులో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోంది. దీంతో సిబ్బంది తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు పారితోషికం చెల్లిస్తుందా లేదా అన్న ప్రశ్నలు సిబ్బందిని వెంటాడుతున్నాయి. చిరుద్యోగులమైన తాము ప్రభుత్వం ఇచ్చే పారితోషికం, వేతనాలపైనే ఆధారపడుతున్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారితోషికం నిధులు వెంటనే విడుదల చేయాలని ఎన్యూమరేటర్లు, డాటా ఆపరేటర్లు ప్రభుత్వాన్ని, జిల్లా ఉన్నతాధికారులను కోరుతున్నారు.



సర్వే వివరాలను డాటాలో నమోదు చేస్తున్న ఆపరేటర్లు



### ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాం..

రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కులగణన సర్వే నిర్వహించాం. ఒక్కో ఫాం పూర్తి చేయటానికి కనీసం 15 నుంచి 20 నిమిషాల వరకు సమయం పట్టింది. సర్వే చేసినందుకు పారితోషికంగా రూ.10 వేలు చెల్లిస్తామని చెప్పారు. అధికారులను అడిగితే ప్రభుత్వానికి నివేదించాం.. నిధులు వస్తాయంటూ కాలం వెళ్లదీస్తున్నారు. ఆర్థికంగా బాగా ఇబ్బంది పడుతున్నాం.. దయచేసి మాకు ఇస్తానన్న పారితోషికం వెంటనే చెల్లించాలి.

–బీవీ సత్యనారాయణ, ఎన్యూమరేటర్, అశ్వారావుపేట

### త్వరలోనే పారితోషకం చెల్లింపు

కులగణన సర్వేలో పాల్గొన్న సిబ్బందికి త్వరలోనే పారితోషికం చెల్లిస్తాం. ఇప్పటికే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. సర్వే సిబ్బంది ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం కచ్చితంగా పారితోషికం చెల్లిస్తుంది.

–కొత్తూరి సంజీవ్‌కుమార్, చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్, కొత్తగూడెం



## అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు

### అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఎంపిక చేయాలి: కలెక్టర్ జితేశ్



భద్రాద్రి కొత్తగూడెం, మార్చి 7 (నమస్తే తెలంగాణ): అర్హులైన నిరుపేదలకే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులు, ధరణి ధరఖాస్తులపై కలెక్టర్ సంబంధిత అధికారులతో టెలీ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులను అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని ఆదేశించారు. సమన్వయంతో పనిచేసి ఎల్–1, ఎల్–2, ఎల్–3 జాబితాను తయారు చేయాలని ఆదేశించారు. నివేదికలు ఆమోదం పొందిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. ఎల్–1లో అర్హత లేని వారిని పరిశీలించి తొలగించాలని, అందుకు గల కారణాలను నమోదు చేయాలని సూచించారు. అర్హత కలిగి ఉండి ఎల్–1 జాబితాలో పేర్లు రాని వారి పేర్లను కూడా నమోదు చేయాలని సూచించారు. ఇంకుడు గుంతల నిర్మాణాలు, ఫారం పాండ్స్ వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని చెప్పారు. ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు మార్చి 31 వరకు కల్పిస్తున్న 25 శాతం రాయితీని సద్వినియోగం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని, పెండింగ్ ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు.

## రద్దీ ప్రాంతాల్లో మరుగుదొడ్లు నిర్మించాలి

### 'శ్రీరామనవమి' పనుల పరిశీలనలో భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్




భద్రాచలం ఏఎస్ఆర్ కాలనీలో డబుల్ బెడ్‌రూం ఇళ్లను పరిశీలిస్తున్న పీవో రాహుల్

భద్రాచలం, మార్చి 7: శ్రీరామ నవమి వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చే అవకాశం ఉన్నందున అందుకు తగ్గట్లుగా రద్దీ కూడళ్లు, భక్తులు బస చేసే ప్రాంతాల్లో తాత్కాలిక, శాశ్వత ప్రాతిపదికన మరుగుదొడ్ల నిర్మాణం చేపట్టి పనులు వేగవంతం చేయాలని భద్రాచలం ఐటీడీఏ పీవో రాహుల్ ఆదేశించారు. భద్రాచలంలో కాపా రామలక్ష్మి, బస్టాండ్, జూనియర్, డిగ్రీ కాలేజీ, పార్కు పక్కన తాత్కాలికంగా, శాశ్వతంగా నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను ఆయన శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భక్తులు బస చేసే ప్రదేశాల్లో నీటి సమస్య తలెత్తకుండా టాయిలెట్లు నిర్మించాలని, స్నానపు గదులు కూడా అందుబాటులో ఉండాలన్నారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న సులభ్ కాంప్లెక్స్ తాత్కాలిక మరుగుదొడ్ల పనులకు కూలీలను ఎక్కువగా వినియోగించి ఈ నెల 25 వరకు పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు ఏఎంసీ కాలనీ, మనుబోతుల చెరువు దగ్గర ఉన్న డబుల్ బెడ్‌రూం ఇండ్లను, గిరిజన బాలుర ఆశ్రమ పాఠశాలలో నిర్మిస్తున్న డైనింగ్ హాలు పనులను పరిశీలించారు. పీవో వెంట ఈఈ చంద్రశేఖర్, డీఈ హరీష్, మిషన్ భగీరథ ఏఈఈ నారాయణరావు, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.



బీఆర్ఎస్ ఆవిర్భావ రజతోత్సవం నేపథ్యంలో ఏప్రిల్ 27న జరిపే బహిరంగ సభకు సంబంధించిన అంశంపై ఎర్రవల్లిలోని తన నివాసంలో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ అధినేత కేసీఆర్. చిత్రంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ తాతా మధు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య



## క్రీడల్లో ప్రతిభ చాటాలి

### క్రీడల ముగింపు కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు



వాలీబాల్ పోటీల ఫైనల్ మ్యాచ్‌ని ప్రారంభిస్తున్న ఎస్పీ రోహిత్ రాజు

చర్ల, మార్చి 7: ఆదివాసీ యువకులు ఆటల్లో ప్రతిభను ప్రదర్శించి జాతీయ స్థాయికి ఎదగాలని, జిల్లా, రాష్ట్రానికి పేరు తీసుకురావాలని ఎస్పీ రోహిత్ రాజు ఆకాంక్షించారు. పోలీసుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మూడు రోజులపాటు నిర్వహించిన మండలస్థాయి వాలీబాల్ పోటీలు శుక్రవారం ముగిశాయి. ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్పీ మాట్లాడుతూ.. క్రీడలు మానసికోల్లాసానికి దోహదపడతాయని, నిరంతరం క్రీడా సాధనతో ఆరోగ్యవంతులుగా ఉంటారని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలో విద్య, వైద్యం, రవాణా సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, ఆదివాసీల అభివృద్ధి, సంక్షేమమే పోలీసు శాఖ ప్రధాన లక్ష్యమని అన్నారు. తెలంగాణ, ఛత్తీస్‌గఢ్ యువకులు క్రీడా పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. పోటీల్లో ప్రథమ బహుమతి చీమలపాడు, ద్వితీయ బహుమతి సుందరయ్యకాలనీ, మూడు, నాలుగు స్థానాల్లో నిలిచిన పెదుట్లపల్లి, మామిడిగూడెం జట్లకు ఎస్పీ బహుమతులు అందజేశారు. భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్‌కుమార్ సింగ్, సీఆర్‌పీఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ రాజ్‌కుమార్, చర్ల సీఐ రాజువర్మ, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ్ పాల్గొన్నారు.

## గోదావరి జలాల సాధనే లక్ష్యం

- గిరిజనుల భూములను ఎండబెట్టి.. మైదాన ప్రాంతానికి నీళ్లా?
- ఇల్లెందులో అఖిలపక్ష సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గుమ్మడి




సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య

ఇల్లెందు, మార్చి 7: గోదావరి జలాల సాధనే లక్ష్యంగా అఖిలపక్షం ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నర్సయ్య పిలుపునిచ్చారు. ఇల్లెందు పట్టణంలోని సీపీఐ పార్టీ కార్యాలయంలో శుక్రవారం జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. పోరాటాల పురిటిగడ్డ ఇల్లెందు నియోజకవర్గంలో సీతారామ ప్రాజెక్టు నిర్మించడంతో తమ పంట భూములకు నీళ్లు వస్తాయని గిరిజనులు, రైతులు ఎంతో సంతోషించారని, కానీ.. గిరిజన ప్రాంత భూములను ఎండబెట్టి మైదాన ప్రాంతాలకు నీళ్లు తరలించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. ఇల్లెందు నియోజకవర్గానికి, భద్రాద్రి జిల్లాలోని అన్ని మండలాలకు గోదావరి నీళ్ల కోసం అఖిలపక్షం ఆధ్వర్యంలో ముందుకు సాగుతామన్నారు. అలాగే బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు, గోదావరి జలాల తరలింపు, రైతుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేస్తామన్నారు. కార్యక్రమంలో అఖిలపక్షం నాయకులు దేవరకొండ శంకర్, అబ్దుల్ నబి, కొక్కు సారంగపాణి, షేక్ యాకూబ్ షావలి, బుర్ర వెంకన్న, రాసుద్దీన్, రవి, కాంతారావు పాల్గొన్నారు.

## సంగారెడ్డి ఎస్పీగా కొత్తగూడెం ఓఎస్డీ



పరితోష్ పంకజ్ (ఫైల్)

కొత్తగూడెం ప్రగతి మైదాన్, మార్చి 7: కొత్తగూడెం అదనపు ఎస్పీ(ఆపరేషన్స్) పరితోష్ పంకజ్‌కు సంగారెడ్డి ఎస్పీగా ఉద్యోగోన్నతి లభించింది. రాష్ట్రవ్యాప్తంగా 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేయడంతో పాటు కొందరికి ఉద్యోగోన్నతి కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఉద్యోగోన్నతి అందుకున్న వారిలో కొత్తగూడెం ఓఎస్డీ కూడా ఉన్నారు. పరితోష్ పంకజ్ స్వస్థలం.. బీహార్ రాష్ట్రంలోని బోజ్‌పూర్ జిల్లా ఆరా పట్టణం. ఆయన తండ్రి నరేంద్ర సత్యనారాయణ సింగ్.. రిటైర్డ్ ప్రొఫెసర్. విద్యాభ్యాసం పూర్తయ్యాక ఆయన 2010 నుంచి 2015 వరకు ప్రైవేట్ ఉద్యోగిగా పంకజ్ పనిచేశారు. 2015లో మర్చంట్ నేవీలో ఉద్యోగం పొందారు. అందులో సెకండ్ నేవిగేటింగ్ కమాండర్‌గా పనిచేశారు. 2020లో సివిల్స్‌లో విజయం సాధించి, ఐపీఎస్ అధికారిగా ఎంపికయ్యారు. శిక్షణ అనంతరం గ్రేహౌండ్స్ విభాగంలో అసాల్ట్ కమాండర్‌గా మొదటి పోస్టింగ్ అందుకున్నారు. 2023లో బదిలీపై భద్రాచలం ఏఎస్పీగా వెళ్లారు. 2024 జూలైలో అదనపు ఎస్పీగా ఉద్యోగోన్నతి పొందారు. కొత్తగూడెం ఓఎస్డీగా, ఆ తర్వాత భద్రాచలం ఏఎస్పీగా పనిచేశారు. మావోయిస్టుల కార్యకలాపాల నిర్మూలనతోపాటు ఆ పార్టీ నాయకులు, సభ్యులు, సానుభూతిపరుల లొంగుబాటుకు కృషి చేశారు. తాజాగా.. ఉద్యోగోన్నతితో సంగారెడ్డి ఎస్పీగా బదిలీ అయ్యారు.

## పెండింగ్ వేతనాల కోసం ఆందోళన

### మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని పంచాయతీ కార్మికుల డిమాండ్




అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయం వద్ద నినాదాలు చేస్తున్న గ్రామ పంచాయతీ పారిశుధ్య కార్మికులు

అశ్వారావుపేట టౌన్, మార్చి 7: పెండింగ్ వేతనాలు చెల్లించాలని, మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్మికులు అశ్వారావుపేట మండల పరిషత్ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గ్రామపంచాయతీల్లో పనిచేసే కార్మికులకు ప్రతీ నెల మొదటి తేదీనే జీతాలు చెల్లిస్తామని చెప్పి వివరాలు తీసుకున్న ప్రభుత్వం రెండు నెలలుగా జీతాలు చెల్లించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో కార్మికుల కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బంది పడుతున్నాయన్నారు. ప్రభుత్వం వెంటనే పెండింగ్ జీతాలు చెల్లించడంతోపాటు కనీస వేతనంగా రూ.26 వేలు చెల్లించాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సంఘం మండల కన్వీనర్ కేసుపాక నర్సింహారావు, మండల అధ్యక్షుడు యాదగిరి వెంకటప్పయ్య, నాయకులు వేల్పుల ముత్తారావు, విజయ్, సీతారాములు, రాజు తదితరులు పాల్గొన్నారు.


అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు

Advt Special Feature

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
స్త్రీ లేకపోతే జననం లేదు..
స్త్రీ లేకపోతే గమనం లేదు..
స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు...
స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు...
పులిపాటి ప్రసాద్ గ్రూప్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్
లక్ష్మీదేవిపల్లి, కొత్తగూడెం

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు...
శ్రీ రక్ష హాస్పటల్
డా. స్వాతి.కె MBBS., DGO(OSM),
డా. పి. రామ్‌ప్రసాద్ MBBS., M.D., అనస్థీషియా & క్రిటికల్ కేర్

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
ముప్పా దమయంతి

మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
Happy Women's day
కె.నాగమణి
KLR INSTITUTIONS
PALONCHA -507115, BHADRADRI KOTHAGUDEM DIST
KLR COLLEGE OF ENGINEERING & TECHNOLOGY, PALONCHA
B.TECH, M.TECH, MBA, DIPLOMA
EAMCET CODE : KLRT
KLR PHARMACY COLLEGE, PALONCHA
B.PHARMACY
PHARM(D) & PHARM D (PB), M.PHARMACY
COLLEGE CODE : KRCP
LENORA INSTITUTE OF DENTAL SCIENCES
RAJANAGARAM-RAJAHMUNDRY
MDS, BDS & PG DIPLOMA
COLLEGE CODE : LIDS
KLR COLLEGE OF PHYSIOTHEROPHY, PALONCHA
BPT
KLR COLLEGE OF EDUCATION
B.ED
ED-CET CODE : KRCP
KLR DEGREE & PG COLLEGE, PALONCHA
KLR JUNIOR & VOCATIONAL JUNIOR COLLEGE, PALONCHA
NEW INDIRA PRIYADARSINI SCHOOL PALONCHA

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
గాదె సునంద
సీనియర్ అడ్వకేట్
B.Com, B.Ed, D.Com., LL.M,
Bar Association
కొత్తగూడెం. Cell: 7981616148

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
ఆధునిక మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధిని సాధించాలని కోరుకుంటూ...
చంద్రుగొండ మండల మహిళలకు, అధికారులకు,
చంద్రుగొండ మండల మహిళలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
స్త్రీ లేకపోతే జననం లేదు..
స్త్రీ లేకపోతే గమనం లేదు..
స్త్రీ లేకపోతే సృష్టిలో జీవం లేదు...
స్త్రీ లేకపోతే అసలు సృష్టే లేదు...
పాల్వంచ మండల మహిళలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
Happy Women's Day
ఆధునిక మహిళలు అన్నిరంగాలలో అభివృద్ధిని సాధించాలని కోరుకుంటూ...
ఇల్లందు మండల మహిళలకు, మరియు అధికారులకు, అనధికారులకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలతో..
ఇల్లందు మండల మహిళలు